ఎస్టీపీ పనులు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 28 : కాముని చెరువు వద్ద నిర్మిస్తున్న ఎస్టీపీ పనులను వేగవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం బాలాజీనగర్ డివిజన్‌లోని రెయింబో విస్తాస్ రాక్ గార్డెన్ పక్కన నిర్మిస్తున్న ఎస్టీపీ పనులను ఎమ్మెల్యే కృష్ణారావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో చెరువుల పరిరక్షణ, సుందరీకరణలో భాగంగా చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తైతే చెరువుల్లోకి స్వచ్ఛమైన నీరు చేరుతుందని.. తద్వారా చెరువులు ఆహ్లాదకరంగా మారుతాయన్నారు. చెరువుల్లో దుర్గంధం మాయమవుతుందని, పరిసర ప్రాంతాల్లో దోమల బెడద తప్పుతుందన్నారు. చేపట్టిన పనుల విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, స్థానిక నేతలు అధికారులున్నారు.

బాలాజీనగర్ డివిజన్‌లో ఎస్టీపీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

డాక్టర్‌పై దాడి చేసినవారిని శిక్షించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఐఎంఏ కార్యదర్శి రవికృష్ణ

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 28 : కేపీహెచ్‌బీ కాలనీలోని అనుపమ వైద్యశాలలో చికిత్స నిమిత్తం వచ్చిన రోగి బంధువులు డాక్టర్‌పై దాడులకు పాల్పడడం బాధాకరమని, డాక్టర్‌పై దాడి చేసిన వారిని చట్టరీత్యా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) కూకట్‌పల్లి కార్యదర్శి రవికృష్ణ, మాజీ అధ్యక్షుడు మదన్ మోహన్ కోరారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..ఆ వైద్యశాలకు కన్నా(25) అనే బాధితుడు ఆయాసం, విరేచనాలు, అనారోగ్యంతో వైద్యశాలకు రాగా, అత్యవసర వైద్య సేవలందిస్తుండగా అతడు మృతి చెందినట్లు తెలిపారు. దీంతో రోగి బంధువులు, స్నేహితులు వైద్యుడు నిఖిల్, వైద్యశాల సిబ్బందిపై దాడులకు పాల్పడ్డారన్నారు. దీంతో కేపీహెచ్‌బీకాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, చట్టపరం దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ సంపత్‌రావు, డాక్టర్ నిఖిల్ ఉన్నారు.

మేడ్చల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హనుమంత్ రెడ్డి

మేడ్చల్, మార్చి 28 : మేడ్చల్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చీదు హన్మంతరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం 2024-25 ఏడాదికి సంబంధించి మేడ్చల్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు ఎన్నికలు జరుగగా, మిగతా పదవులకు ఏకగ్రీవం అయ్యాయి. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి హన్మంతరెడ్డి, ఉప్పల అనిల్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి పోటీ పడ్డారు. మొత్తం 210ఓట్లు ఉండ గా.. 196 పోలయ్యాయి. అందులో హన్మంత్‌రెడ్డికి 99 ఓట్లు, 91 ఉప్పల అనిల్‌కుమార్ వచ్చాయి. ప్రభాకర్ రెడ్డికి కేవలం 6ఓట్లే వచ్చాయి. అనిల్‌కుమార్‌పై హన్మంతరెడ్డి 8 ఓట్లతో గెలుపొందాడు. కాగా, ప్రధాన కార్యదర్శి పదవికి లింగారెడ్డి, పవన్‌కుమార్ పోటీపడ్డారు. లింగారెడ్డికి 117 ఓట్లు రాగా పవన్‌కుమార్‌కు 79 ఓట్లు వచ్చాయి. 38 ఓట్ల మెజార్టీతో పవన్‌కుమార్ గెలుపొందారు. ఎన్నికల అధికారులుగా రామకృష్ణ, ధనుంజయ్ వ్యవహరించారు.

తాత్కాలిక కూల్చివేతలు

- చేతులు దులుపుకుంటున్న అధికారులు
- ఫాక్స్‌సాగర్ ఎఫ్‌టీఎల్ స్థలాలపై అధికారుల చిన్నచూపు
- అక్రమ నిర్మాణదారులకు అనుకూలంగా చర్యలు

కొంపల్లి మున్సిపాలిటీ ఫాక్స్‌సాగర్ చెరువు ఎఫ్టీఎల్‌లో వెలిసిన అక్రమ నిర్మాణం.. కూల్చకుండా వదిలిపెట్టిన దృశ్యం

అక్రమ నిర్మాణాన్ని ఒక వైపు తాత్కాలికంగా కూల్చివేసిన దృశ్యం

కుత్బుల్లాపూర్,మార్చి28 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంట స్థలాలకు రక్షణ లేకుండా పోతుంది. భూములకు రక్షించాల్సిన అధికారులే..అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలకడంతో రాబోయే రోజుల్లో మరింత అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి నెలకొంది. దీనికి నిదర్శనం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఫాక్స్ సాగర్ చెరువుకు ఆనుకొని సర్వే నంబర్ 124లో ఎఫ్టీఎల్ స్థలంలో అక్రమంగా వెలిసిన నిర్మాణమే. ఫాక్స్‌సాగర్ ఎఫ్టీఎల్ స్థలాలు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని వెలుగులోకి వచ్చింది. దీనిపై స్పందించిన అధికారయంత్రాంగం సదరు అక్రమ నిర్మాణదారుడికి నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత కూల్చివేసేందుకు అస్కారం ఉన్నప్పటికి అక్రమ నిర్మాణదారులకు అనుకూలంగా తాత్కలికంగా కూల్చివేతలు చేపట్టి మమా అన్పించుకున్నారు. కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ కె.శ్రీహరిని వివరణ కోరగా తమకు ఏలాంటి ప్రమేయం లేదని, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కూల్చివేయొచ్చు అని సమాధానం ఇచ్చారు. ఇరిగేషన్ అధికారులను సంప్రదిస్తే స్పందించిన దాఖలాలు లేకుండా పోయాయి. ఇక మిగిలింది దుండిగల్-గండిమైసమ్మ తహశీల్దార్‌ను వివరణ కోరగా దానిపై సందర్శించి చూస్తామని చెప్పారు. దీని బట్టి చెరువు స్థలాల పరిరక్షణపై అధికారయంత్రాంగంపై పనితీరుపై స్పష్టం అవుతుంది. ఎఫ్టీఎల్ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాన్ని పూర్తిగా కూల్చకుండా తాత్కలికంగా కూల్చివేయడం పట్ల స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంతో పాటు అక్రమంగా వెలుస్తున్న నిర్మాణాలపై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని దూలపల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 28 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో గురువారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) క్రింది విధంగా ఉన్నాయి. టమాట 15, వంకాయ 18, బెండకాయ 45, పచ్చిమిర్చి 55, బజ్జి మిర్చి 45, కాకర కాయ 35, బీరకాయ 45, క్యాబేజి 21, ఫ్రెంచ్ బీన్స్ 65, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 18, దొండ 20, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 70, ఆలుగడ్డ 25, కీరా 25, దోసకాయ 18, సొరకాయ 9, పొట్లకాయ (1) 18, కందగడ్డ 65, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 22, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 35, ముళ్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 18, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు(12) 55 నుంచి 60, మునగకాయ(1) 5 నుంచి 6, పచ్చి బఠాని 57, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 200, అల్లం 160, వెల్లుల్లి 180, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి : జీఎం ప్రభాకర్‌రావు

కూకట్‌పల్లి జలమండలి పరిధిలో అవగాహన ర్యాలీలో జలమండలి సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 28 : తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని కూకట్‌పల్లి జలమండలి జీఎం అంబటి ప్రభాకర్‌రావు అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గురువారం జలమండలి పరిధిలోని పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూకట్‌పల్లి జలమండలి పరిధిలో అన్ని సెక్షన్లలో నీటి సంరక్షణ చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న 56 వర్షం నీటి ఇంకుడు గుంతలను పునరుద్ధరించే పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ బాధ్యతగా నీటిని పొదుపుగా వాడాలని కోరారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎంలు, మేనేజర్లు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ సభ్యులున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల వితరణ

మూసాపేట ప్రభుత్వ(బాలురు)ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ సంస్థ 10 కుర్చీలను వితరణగా అందించారు. గురువారం పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నల్ల సంతోష్‌కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మేడిశెట్టి నరేశ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి నాగార్జున, ప్రాజెక్టు మేనేజర్ విజయకుమార్ గుప్తా, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం కృష్ణయ్య పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 28

వేడుకగా పశుపతినాథ విగ్రహప్రతిష్ఠ

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఐక్యత, శాంతి నెలకొనాలని నేతలు ఆకాంక్షించారు. రంగారెడ్డినగర్ డివిజన్ ఏపీ హౌసింగ్‌బోర్డ్ కాలనీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం పశుపతినాథ విగ్రహప్రతిష్ఠాపన జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో గోపుర, ధ్వజప్రతిష్ఠ జరిపారు. మధ్యాహ్నం అన్నదానం అనంతరం హోమం నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల విగ్రహాలతో ఊరేగింపుగా గ్రామోత్సవం జరిపారు. పలువురు నేతలు, నిర్వాహకులు హాజరై పూజలు చేశారు. శుక్రవారం ఎల్లమ్మతల్లికి హోమం, కలిశపూజలు చేస్తారు. శనివారం గోపూజ, ఒగ్గుబృందంతో మైలపోలుతో వేడుకలు ముగియనున్నాయి.

– జగద్గిరిగుట్ట, మార్చి 28

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

మేడ్చల్,మార్చి28: లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ చేసే కేంద్రాలపై చట్టపరంగా తీసుకునే చర్యలకు బాధ్యులు కావాల్సి ఉంటుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రఘునాథస్వామి హెచ్చరించారు.డీఎంహెచ్‌వో అధ్యక్షతన జిల్లా స్థాయి సలహా సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం, సోనోగ్రఫి కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలలు, ఇమేజింగ్ కేంద్రాల ఏర్పాటుకు వస్తున్న దరఖాస్తులపై చర్చించారు. తాజా సంస్థలు, గతంలో ఉన్న సంస్థల పునరుద్ధరణ దరఖాస్తులపై చర్చించి ఆమోదించారు. ఈసందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ లింగ ఎంపిక నిషేధం అన్నారు. చట్టంలో పేర్కొన్న ప్రత్యేక సందర్భాల్లో కాకుండా ఇతర ప్రయోజనాల కోసం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంసీహెచ్, పీసీపీఎన్‌డీటీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ గీతా ప్రసాద్, సలహా సంఘం సభ్యులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ డి.స్వర్ణలత, పీఆర్‌వో అరుంధతి, ఏపీపీ రాధ వంద్ర, కుమార కృపా, హైమావతి, ఎన్జీవో ఏంజెలా డేవిస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి రఘునాథస్వామి

సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో గురువారం కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు తన బృందంలో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. మాజీ కౌన్సిలర్లు ఈవీ.సాగర్‌రావు, బొబ్బా రంగారావు, బొడ్డు వెంకటేశ్వరరావు సోదరులు, గజ్జేశ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.నరసింహారెడ్డి, సెక్రటరీ మురళీగౌడ్, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. అలాగే పలు శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

– దుండిగల్, మార్చి 28

ఆర్ట్ గ్యాలరీలో హిందుస్థాన్ ఫైల్స్ చిత్రకళా ప్రదర్శన

అద్భుత కళాఖండాలకు మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ వేదికగా నిలిచింది. 18, 19వ శతాబ్దంలో పలువురు ప్రముఖులు వేసిన అద్భుత పెయింటింగ్స్, డాక్యుమెంటరీలను ఒక దగ్గరకు చేర్చిన విరాసత్ ఫౌండేషన్ గురువారం స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో హిందుస్థాన్ ఫైల్స్ పేరిట ప్రత్యేక చిత్రకళా ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఇందులో రవీంద్రనాథ్ ఠాగూర్ వేసిన పెయింటింగ్స్‌తో పాటు యూరోపియన్ కళాకారులు వేసిన పెయింటింగ్స్‌ను ఉంచారు. వివిధ దేశాలలో ఉన్న పలు చిత్రాలను ఫౌండేషన్ వేలం ద్వారా, ప్రభుత్వం ద్వారా సంపాదించి ప్రదర్శనలో ఉంచింది. ఈ ప్రదర్శన ఈనెల 28నుంచి ఏప్రిల్ 7వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆర్ట్ గ్యాలరీ సిబ్బందితో పాటు ఆంజనేయ రెడ్డి, బైరు రఘురామ్, సంజయ్ అస్తపుత్ర, గణేశ్, పార్థోరాయ్‌లు పాల్గొని ప్రదర్శనలోని చిత్రాలను తిలకించారు.

– కొండాపూర్, మార్చి 28

సెయింట్‌మార్టిన్‌లో టెక్నోవేషన్-24 ఎక్స్‌పో

దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో పలు కళాశాలలను కలుపుకొని జాతీయస్థాయి ఆవిష్కరణ పోటీలో భాగంగా టెక్నోవేషన్-2024 ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ వేడుకలను కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్‌యాదవ్, గ్రూప్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ డా.పి.సంతోష్‌కుమార్‌పాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను స్థానిక విద్యార్థులకు తెలియపర్చేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో అవసరమన్నారు. విద్యార్థులు ఇలాంటి వాటిని సద్వినియోగం చేసుకొని పరిశోధనలపై మరింత పరిశీలనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్, మార్చి 28

క్రీడాకారుడికి అభినందన

థాయిలాండ్‌లో జరిగిన అంతర్జాతీయ థాయి మార్షల్ ఆర్ట్స్ గేమ్స్‌లో కాంటాక్ట్ ఫైట్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన విశాల్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత మెడల్స్ సాధించాలని అభినందించారు. కార్యక్రమంలో కోచ్‌లు రవీందర్, సంతోష్, ప్రవీన్ ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 28

చర్చి ప్రారంభం

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఫేజ్ 2లో న్యూజెరూసలేం మినిస్ట్రీస్ ప్రార్థన మందిర పునఃప్రతిష్ట కార్యక్రమం గురువారం జరిగింది. కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ సహా భక్తులకు ఆయన శుభాకాంక్షలు తెలిపపారు. కార్యక్రమంలో ఫిలిప్, భాస్కర్, యాదగిరి, రవీందర్ పాల్గొన్నారు.–మియాపూర్, మార్చి 28

బాలుడి వైద్యానికి నవదీప ఫౌండేషన్ ఆర్థిక సాయం

కొండాపూర్, మార్చి 28: కాలిన గాయాలతో చికిత్సను పొందుతున్న బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయమందించి హైటెక్‌సిటీలోని మైహోం నవదీప ఫౌండేషన్ తమ ఉదారతను చాటుకున్నది. బస్వరాజ్(3) ఆడుకుంటూ ఎత్తులో ఉన్న వస్తువును తీసుకునేందుకు వెళ్లి వేడి నీటి బకెట్‌లో జారి పడ్డాడు. దీంతో తీవ్రంగా గాయపడి, స్థానికంగా ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం నవదీప ఫౌండేషన్ రూ. 1,45,000 బాలుడి తండ్రి శాంతికుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు సామర్ల సత్యనారాయణ, శేషు కుమారి, ప్రసన్న, ప్రొఫెసర్ ప్రసాద్ రావు, డాక్టర్ రమణబాబు, రవి గంటి, సత్యానందం, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, ప్రసాద్ రావు, శ్రీనివాస్‌రావు, ఆనందం, తదితరులు పాల్గొన్నారు.



బాలుడి వైద్యానికి చెక్కు అందజేస్తున్న నవదీప ఫౌండేషన్ ప్రతినిధులు

ఓటీఎస్‌ను వినియోగించుకోండి: డీసీ

మియాపూర్, మార్చి 28 : ఆస్తిపన్నును సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటును అందించాలని చందానగర్ సర్కిల్ డీసీ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీకి ప్రకటించిన ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చందానగర్ సర్కిల్ వ్యాప్తంగా ఓటీఎస్ కింద రూ.41 కోట్ల మేర ఆస్తిపన్ను బకాయిలు లక్ష్యంగా ఉన్నట్లు, ఇప్పటి వరకు రూ.5 కోట్ల వరకు వసూలైనట్లు డీసీ తెలిపారు. సర్కిల్ పరిధిలో మొండి బకాయిదారులకు వారెంట్‌లను జారీ చేస్తున్నట్లు, ఇప్పటికే 30కి పైగా జారీ చేశామన్నారు. ఆస్తిపన్ను బకాయిలను 90శాతం వడ్డీ రాయితీతో ఏకకాలంలో చెల్లించేందుకు ప్రకటించిన ఓటీఎస్‌కు మార్చి 31 తుది గడువు అని డీసీ వంశీకృష్ణ పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలో ఓటీఎస్ కింద నెలకొన్న ఆస్తిపన్ను బకాయిలపై రూ.20కోట్లకు పైగా వడ్డీ మాఫీ వర్తించిందన్నారు. పన్ను బకాయిదారులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పన్ను చెల్లింపులను గడువులోగా చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని డీసీ వంశీకృష్ణ కోరారు.



చందానగర్ సర్కిల్ పరిధిలో ఓ వాణిజ్య సంస్థ నుంచి రూ.11లక్షల ఆస్తిపన్ను బకాయి చెక్కు అందుకుంటున్న చందానగర్ సర్కిల్ ఆస్తిపన్ను విభాగం అధికారులు. ఈ సంస్థకు రూ.3లక్షలకు పైగా వడ్డీ రాయితీ లభించింది.

ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో ముగిసిన జీఐ మహోత్సవం



ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఆర్ఐటీ కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

దుండిగల్,మార్చి 28 : నగరశివారు, దుండిగల్ మున్సిపాలిటీ పరిధితోని ఎంఎల్ఆర్ఐటీ కళాశాలకు చెందిన ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఈనెల 26న ప్రారంభమైన జీఐ(జియోలాజికల్ ఇండికేషన్) మహోత్సవం గురువారం ముగిసింది. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ వేడుకల్లో భౌగోళిక సూచిక ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ముగింపునకు ఎంఎల్ఆర్ఐటీ కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీఐ మహోత్సవ్ సాంస్కృతిక వారసత్వ సంపదకు, దానిని సంరక్షించడానికి అంకితమైన వారి అభిరుచికి నిదర్శనమన్నారు. జీఐల కింద గుర్తింపు పొందిన స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో జీఐ మహోత్సవం కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జానపద నృత్యాలు, సంగీత పఠనాలు, సంప్రదాయ కళా ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ముగింపు కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీఎం కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, డా.కే.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఎల్ఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, ఈవెంట్ నిర్వాహకులు, ఐపీఐఫ్‌సీ హెడ్, డాక్టర్ ఏ.వివేక్ ఆనంద్, ఏఐ ఎంఎల్ ప్రొఫెసర్ విజయ్ జగడం, సీఐఈ హెడ్ డాక్టర్ బలరాం యెలమశెట్టి తదితరుల తోపాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

దుండిగల్,మార్చి28 : సైబర్ సెక్యూరిటీ రంగంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయని, వాటిని గమనిస్తూ సాంకేతికాభివృద్ధికి అనుగుణంగా తమ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని వీఎన్ఆర్‌వీజేఐఈటీ కళాశాల ప్రధానాధ్యాపకులు ఉద్బోధించారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్‌లోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(వీఎన్ఆర్‌వీజేఐఈటీ) కళాశాలలోని సీఎస్ఈ (సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్)ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సాంకేతికాభివృద్ధి, కెరియర్ అవకాశాల గురించి వర్క్‌షాప్ నిర్వహించారు. క్లౌడ్ సెక్యూరిటీ అలయన్స్ (సీఎస్ఏ) బెంగళూరు ఛాప్టర్, ఐఎస్‌సీ-2 ఛాప్టర్ హైదరాబాద్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యశాలలో సుమారు 530 మంది విద్యార్థులు పాల్గొనగా.. డిజిటల్ సెక్యూరిటీకి సంబంధించిన వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులు డేటా, అప్లికేషన్స్, క్లౌడ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి రంగాల్లో భద్రతాపరమైన సాంకేతిక పరిజ్ఞానం, విపత్తులు, విపత్తు నిర్వహణ ఎంత ముఖ్యమో సోదాహరణంగా వివరించారు. ఈ కార్యశాల ప్రారంభోత్సవంలో కళాశాల ప్రధానాధ్యాపకులు సీడీ.నాయుడు, బీ.చెన్నకేశవ రావు, సీఎస్ఈ సీఎస్‌డీఎస్ విభాగాధిపతి ఎమ్.రాజశేఖర్, సీఎస్ఏ బెంగళూరు ఛాప్టర్ అధ్యక్షురాలు దీవదారి సత్యవతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వి.ప్రశాంతి, జి.మౌనిక తదితరులు పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు,అధ్యాపకులు

సూసైడ్ నోట్ రాసి.. వ్యక్తి అదృశ్యం

సతీశ్(ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి28: నాకున్న సమస్యల వల్లే నేను చనిపోతున్నాను.. నా చావుకు ఎవరూ కారణం కాదని సూసైడ్ నోట్ రాసిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. హన్మకొండకు చెందిన వంచనగిరి సతీశ్ (30) బతుకుదెరువు కోసం నగరానికొచ్చి కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో నివాసముంటున్నాడు. కాలనీలోని నెక్సెస్ మాల్‌లోని పాంథలూన్ షోరూమ్‌లో హెడ్ క్యాషియర్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 27న అతడు సమాచారమివ్వకుండా విధులకు గైర్హాజరయ్యాడు. తాను నివసిస్తున్న ప్రైవేట్ హాస్టల్ గదిలో సూసైడ్ నోట్ లభించింది. అందులో నా చావుకు ఎవరూ కారణంకాదు.. నాకున్